క్లుప్తంగా

శివాజీ వారసులుగా మారాలి



సుభాష్‌నగర్: భారతీయులందరూ ఛత్రపతి శివాజీ మహారాజ్ వారసులుగా మారాల్సిన సమయం ఆసన్నమైందని ఆర్ఎస్ఎస్ ఇందూరు విభాగ్ సహ కార్యవాహ వరంగంటి శ్రీనివాస్ పేర్కొన్నారు. శక్తివంతమైన సమాజంతోనే శక్తివంతమైన దేశం నిర్మాణమౌతోందని, అందుకోసమే ఆర్ఎస్ఎస్ పని చేస్తుందన్నారు. నగరంలో బుధవారం ఆర్ఎస్ఎస్ ఇందూరు నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ సామ్రాజ్య దినోత్సవానికి ఆయన ముఖ్య వక్తగా హాజరై, మాట్లాడారు. కమ్యూనిస్టులు శివాజీ మహారాజ్ చరిత్రపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం శివాజీనగర్ చౌరస్తాలోని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. సంగీత బృందమైన ఘోష్ బృందము విజయభేరి మోగించింది. వెంకటయ్య, దస్తగిరి, సత్యం, వెంకటేష్, సుమిత్ పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి



ఖలీల్‌వాడి: ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. నగరంలోని సీఐటీయూ కార్యాయలంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించాలన్నారు. ధర్నాలో ఆశ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సుకన్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో..



జక్రాన్‌పల్లి: కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఈనెల 24న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే వివిధ రంగాల్లోని కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్హులైన పేదలందరికీ స్థలాలు ఇచ్చి, ఇళ్లను నిర్మించాలన్నారు. నాయకులు గంగాధర్, శేఖర్, రాజన్న, సాయిలు, సర్వర్ లక్ష్మి, రేణుక, భూదేవి, స్వరూప పాల్గొన్నారు.

21న శత గళార్చన



నిజామాబాద్‌అర్బన్: లోక కల్యాణ కోసం ప్రజల్లో భక్తి చైతన్యాన్ని పెంపొందించడానికి ఏరువాక పౌర్ణిమ పురస్కరించుకుని ఈనెల 21న సౌందర్య లహరి 'శత గళార్చన' సామూహిక పారాయణం ఏర్పాటుచేస్తున్నట్లు శాక్త పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు వేలేటి పవన్ శర్మ తెలిపారు. నగరంలోని గీత భవనం ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆది శంకరాచార్యుల విరచితమైన సౌందర్య లహరి పఠనం వల్ల సకల దోషాలు తొలుగుతాయని, మహిళలకు అఖండ సౌభాగ్యం కల్గుతుందని పురాణాలు చెబుతున్నాయన్నారు. వినాయక్ నగర్ సద్గురు దామం దత్తాత్రేయ మందిర ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం 5గంటల నుంచి 6గంటల వరకు గళార్చన ఉంటుందన్నారు. ఆసక్తి గల మహిళలు 93947 24529ను సంప్రదించాలన్నారు.

రాష్ట్రకమిటీ సమావేశాలను విజయవంతం చేయాలి



ఖలీల్‌వాడి: నగరంలోని జనార్దన్ గార్డెన్స్‌లో ఈనెల 23, 24 తేదీలలో నిర్వహించే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏశాల గంగాధర్, పెద్ది వెంకట్రాములు పేర్కొన్నారు. నగరంలోని సంఘం జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వ్యవసాయ, ఉపాధి హామీ కూలీలు, సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం చర్చించడానికి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాయకులు నాగుల గోవర్ధన్, గోశం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయాలి



నగరంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న వైద్యశాఖ అధికారులు



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

నిజామాబాద్‌నాగారం: 1 నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేయాలని జిల్లా టీకాల అధికారి డాక్టర్ అశోక్ అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో బుధవారం ఏర్పాటు చేసిన ర్యాలీని అశోక్, నిజామాబాద్ డివిజన్ ఉప వైద్యాధికారి అంజనా జెండా ఊపి ప్రారంభించారు. అశోక్ మాట్లాడుతూ.. 20 నుంచి జిల్లా వ్యాప్తంగా నులి పురుగుల నివారణ కోసం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. వైద్యారోగ్య సిబ్బంది,పాఠశాల సిబ్బంది ఉన్నారు.

సిరికొండ/ఇందల్వాయి/నిజామాబాద్‌రూరల్: సిరికొండ మండల కేంద్రంలో బుధవారం వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. మండల వైద్యాధికారి అర్వింద్ మాట్లాడుతూ.. ఈ నెల 20నుంచి 27 వరకు పిల్లలందరికీ నులి పురుగు నివారణ మాత్రలను వేయనున్నట్లు తెలిపారు. సీహెచ్‌వో అనంత్‌రావు, సూపర్‌వైజర్లు మేరీ, మండోదరి, తబిత, సాయికిరణ్, అనిల్‌కుమార్, రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇందల్వాయి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య విస్తరణ అధికారి శంకర్, అక్బర్ అలీ, తదితరులు పాల్గొన్నారు. రూరల్ మండలం మల్లారంలో స్థానిక వైద్యశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.



సిరికొండలో..



ఇందల్వాయిలో..



మల్లారంలో..

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు






నగరంలో కేక్‌కట్ చేస్తున్న షబ్బీర్‌అలీ, మోహన్‌రెడ్డి.. ఇందల్‌వాయిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఖలీల్‌వాడి/ఇందల్వాయి/జక్రాన్‌పల్లి/సిరికొండ: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర కోఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం వారు మట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసం కృషి చేసే వ్యక్తి రాహుల్ గాంధీ అనిఅన్నారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బీన్ హందాన్, పీసీసీ కార్యదర్శి గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నగర అధ్యక్షుడు కేశవేణు, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, రాజనరేందర్‌గౌడ్, వైశాలి సంతోష్, లవంగ ప్రమోద్, కార్పొరేటర్ అరుణ్, ఫర్హాన్, విపుల్‌గౌడ్, రేవతి, చంద్రకళ ఉన్నారు. ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద రూరల్ ఎమెల్యే భూపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేశారు. నవీన్ గౌడ్, భాస్కర్‌రెడ్డి, శేఖర్ గౌడ్, వెంకట్‌రెడ్డి, సంతోష్ రెడ్డి, గంగారెడ్డి ఉన్నారు. జక్రాన్‌పల్లి, సిరికొండ మండలాల్లోనూ పార్టీ శ్రేణులు రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.

నాగారం సెక్షన్ ఏఈ సంతకం ఫోర్జరీ?



నిజామాబాద్‌నాగారం: నగరంలోని టౌన్–3 సెక్షన్ పరిధిలోని నాగారం సెక్షన్ ఏఈ సంతకం ఫోర్జరీ చేసిన ఘటన కలకలం రేపుతోంది. ఫోర్జరీ సంతరం చేసిన ఫైల్ ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇటీవల ఏఈ సెలవులో ఉండడంతో ఉద్యోగులు ఓ వినియోగదారుడికి సంబంధించిన టవర్‌కు సింగిల్ ఫేజ్ మీటర్ ఇచ్చేందుకు ఫైల్‌పై ఏఈ సంతకం ఫోర్జరీ చేసి పెద్ద మొత్తంలో ముడుపులు అందుకున్నారని ఉద్యోగులే చర్చించుకుంటున్నారు. ఈనెల 18వ తేదీన నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఫోర్జరీ వ్యవహారంపై చర్చ జరిగినట్లు తెలిసింది. తాను సంతకం చేయలేదని, దీనిపై ఏడీఈ, డీఈతోపాటు పైస్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తానని ఏఈ పేర్కొన్నట్లు సమాచారం.

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దుచేయాలి



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

నిజామాబాద్‌అర్బన్: కేంద్ర ప్రభుత్వం వెంటనే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ)ని రద్దు చేయాలని విద్యార్థిసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం నగరంలో వారు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ బానోత్ రఘురామ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నరేందర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న ఎన్‌టీఏ బోర్డును రద్దు చేసి, నీట్ అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను రాష్ట్రా ప్రభుత్వాలచే నిర్వహించాలని అన్నారు. బాధిత నీట్ విద్యార్థులకు న్యాయం చేయకపోతే బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఇంటి ముట్టడికి వెనకాడం అని హెచ్చరించారు. వివిధ విద్యార్థి సంఘాల నాయకులు రాచకొండ విఘ్నేష్, వేణురాజ్, అంజలి, గణేశ్, గౌతమ్, జన్నారపు రాజేశ్వర్, అనిల్, మహేష్, దీపిక, కుషాల్, గణేష్, సాయి, సందీప్, చోటు, టోకు, ప్రిన్స్, నిఖిల్, అనిల్, మమత పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నేతలకు అవకాశాలివ్వాలి



ఖలీల్‌వాడి: రాజకీయాల్లో యూత్ కాంగ్రెస్ నేతలకు అవకాశాలు ఇవ్వాలని నగర యువజన కాంగ్రెస్ నేతలు కోరారు. నగరంలో బుధవారం వారు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీని మర్యాదపూర్వకంగా కలిశారు. యూత్ నేతలకు అవకాశాలు కల్పించాలని కోరారు. నాయకులు బెన్నీ, బీఎల్ రాజు, కాటిపల్లి రాజు, అబ్దుల్ ఘనీ ఉన్నారు.

సంక్షిప్తం

నియామకం



సిరికొండ: బీజేపీ ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన చింతకుంట రామస్వామి నియమితులయ్యారు. రామస్వామి ఇప్పటి వరకు ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శిగా పార్టీకి సేవలందిస్తున్నారు. ఈసందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన ఎంపీ అర్వింద్, పార్టీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



డిచ్‌పల్లి: మండలంలోని డిచ్‌పల్లి ఖిల్లా గ్రామం ఎస్సీ కాలనీలో 25 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను బుధవారం విద్యుత్‌శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. దీంతో కాలనీతో పాటు గ్రామంలో విద్యుత్ ఓవర్ లోడ్ సమస్య పరిష్కారం అవుతుందని ఏఈడీ, ఏఈలు తెలిపారు. ట్రాన్స్‌కో అధికారులకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో ఈ నెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని వర్సిటీ ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 7గంటలకు క్యాంపస్‌లోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాలలో యోగా దినోత్సవం జరుగుతుందన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనికోరారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని నాగారంలో బుధవారం ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కౌన్సిల్ కార్యక్రమ వాల్‌పోస్టర్లను జిల్లా అధ్యక్షుడు వరదయ్య, ఉపాధ్యక్షుడు శివరాజు ఆవిష్కరించారు. భద్రాది కొత్తగూడెం జిల్లాలో 23న జరిగే ఐఎఫ్‌టీయు రాష్ట్ర కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని వారు కోరారు. నాయకులు దుద్దు గంగాధర్, అల్తాఫ్, లక్ష్మణ్‌గౌడ్, మారుతి, అనిల్, ప్రశాంత్ పాల్గొన్నారు .

ప్రయాణికుడికి బ్యాగు అందజేత



ఖలీల్‌వాడి: వరంగల్ నుంచి కోరుట్ల వరకు ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికుడు ప్రయాణించి, బస్సు దిగే సమయంలో బ్యాగును మరిచిపోయాడు. దీంతో కండక్టర్ రామరాజ్ బ్యాగును గమనించి ప్రయాణికుడు సంతోష్‌కు అప్పగించినట్లు నిజామాబాద్–2 డిపో మేనేజర్ సాయన్న బుధవారం తెలిపారు. రామరాజ్‌ను ఆర్టీసీ అధికారులు అభినందించారు.

ధర్మారం(బి) జీపీ ఇన్‌చార్జి కార్యదర్శిగా జయశ్రీ

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామ పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శిగా జయశ్రీని నియమించినట్లు ఎంపీడీవో రవీందర్ బుధవారం తెలిపారు. గతంలో పనిచేసిన రాజలింగం సస్పెన్షన్‌కు గురైన విషయం తెలిసిందే. దీంతో ఆయన స్థానంలో నడిపల్లి తండా కార్యదర్శిగా పని చేస్తున్న జయశ్రీని ఇన్‌చార్జిగా నియమించినట్లు తెలిపారు.

ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలి

రుద్రూర్: పొతంగల్ మండలం మంజీరా నది నుంచి రాత్రి వేళ ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మహారాష్ట్రకు చెందిన ఇసుక మాఫీయాపై చర్యలు తీసుకోవాలని శివారు రైతులు కోరుతున్నారు. ఈ మేరకు తహసీల్దార్ మల్లయ్యకు బుధవారం వినతి పత్రం అందచేశారు. పంట పొలాలకు నీరు పెట్టడానికి వెళ్లిన రైతులపై దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగురి రైతులపై దాడి చేశారన్నారు. రైతులపై దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకుని అక్రమంగా ఇసుక తరలించకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

డీవీకే వర్ధంతి సభ కరపత్రాల ఆవిష్కరణ



ఖలీల్‌వాడి: నగరంలోని కోటగల్లీలో బుధవారం విప్లవోద్యమ నేత ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి డీవీ కృష్ణ వర్ధంతి సభ కరపత్రాలను సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కమిటీ నాయకులు ఆవిష్కరించారు. 26న జిల్లా కేంద్రంలో జరిగే డీవీకే వర్ధంతి సభను జయప్రదం చేయాలని విప్లవ అభిమానులకు పిలుపునిచ్చారు. డివిజన్ కార్యదర్శి వెంకన్న, సాయగౌడ్, సుధాకర్ ఉన్నారు.

సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో బుధవారం డీవీ కృష్ణ వర్ధంతి సభ కార్యక్రమ కరపత్రాలను సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు రామకృష్ణ, పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. జిల్లాకేంద్రంలో 26న ఆయన స్మారక స్థూపం ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. నాయకులు రమేష్, దామోదర్, లింబాద్రి, రమేష్, కిషోర్, రాములు, ప్రభాకర్, నర్సయ్య పాల్గొన్నారు.

నేటి చిత్రం..



ప్రగతినగర్ రోడ్డు పక్కన ఉన్న కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్

ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె నిర్మించండి

నగరంలోని ప్రగతినగర్ రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. పిల్లరుపై ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయగా కింద ఉన్న వైర్ బాక్స్‌నుంచి వైర్లు కిందకు వేలాడుతున్నాయి. అలాగే ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో చెత్తాచెదారం వేయడంతో మూగజీవాలు వచ్చి, ప్రమాదానికి గురవుతున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేసి, వైర్లను సరిచేయాలని నగరవాసులు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

సేవా కార్యక్రమాలు అభినందనీయం



ధర్మారం(ఎం) గ్రామంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని ధర్మారం (ఎం) గ్రామంలో బుధవారం సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, మాట్లాడారు. రూరల్ మండలంలో సంస్థ ఆధ్వర్యంలో సుమారు మూడు వందల మంది యువకులు వంద క్వింటాళ్ల బియ్యం సేకరించారన్నారు. దీంతో వంద రోజులు అన్నదానం చేయవచ్చునని సంస్థ నిర్వాహకులు సాయిబాబా తెలిపారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి తనవంతు సహకారంగా పది టన్నుల బియ్యంను అందజేస్తామని హామీ ఇచ్చారు.

రానున్న కాలంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం..

మాజీ పీసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నాయకత్వంలో కేంద్రంలో రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భుపతి రెడ్డి అన్నారు. ధర్మారం (ఎం) గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతుందుతో తెలియదని, సంకీర్ణ ప్రభుత్వం నడిపే అనుభవం ప్రధాని మోదీకి లేదన్నారు. కూటమిలోని చంద్రబాబు, నితీష్‌కుమార్‌లు బయటకు రావడం ఖాయం అని జోస్యం చెప్పారు. నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. అనంతరం రాహుల్‌గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. జిల్లా కిసాన్ కేత్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, టీపీసీసీ డెలికేట్ శేఖర్‌గౌడ్, కార్పొరేటర్ గంగాధర్, కుమార్ రెడ్డి, రాకేష్‌శర్మ, రాజేష్ శర్మ, యాదగిరి, సాయిబాబా, సునీత తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు సరికావు

నిజామాబాద్‌అర్బన్: ప్రయివేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేయడం సరికాదని, వెంటనే సదరు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని టీజీవీపీ అధ్యక్షుడు కళ్యాణ్ కోరారు. ఈమేరకు ఆయన బుధవారం డీఈవో దుర్గాప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. సంఘ నాయకులు వినయ్, మహేష్, సుజిత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఎల్లమ్మగుట్ట ప్రాంతంలోగల అమ్మవెంచర్‌లో కార్పొరేటర్ భర్త పంచరెడ్డి సురేందర్ తన ప్లాటును కబ్జా చేశాడని బాధితుడు రాథోడ్ అక్షయ్ ఆరోపించారు. వెంటనే అతడిపై చర్యలు తీసుకోవాలని బుధవారం ఆయన మున్సిపల్ కమిషనర్ మంద మకరందుకు ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,700	వెండి (కిలో)	92,000
22 క్యారెట్స్	67,062	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	64	100	గాజరుగడ్డ	35	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	80	100
జీరకాయ	70	100	దోసకాయ	25	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	100	120	గోబిగడ్డ	25	50
కాకరకాయ	50	80	గోబిపువ్వు	20	40
వంకాయ	40	70	బీట్‌రూట్	25	50
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	70	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	100	130	గోరుచిక్కుడు	60	90
పుదీనా	60	90	చిక్కుడుకాయ	60	90
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మనమే(తెలుగు)-10.50, 01.45, 4.40,7.35,10.30
స్క్రీన్-2	మహారాజా(తెలుగు)-1.45,4.45, 7.45- హరోంహర(తెలుగు)- 10.30
స్క్రీన్-3	మహారాజా(తెలుగు)-10.40, 10.40 హరోంహర(తెలుగు)-1.40,7.35 నీదారే నీకథ(తెలుగు)-4.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	హరోంహర(తెలుగు)-10.45,7.25, 10.40 ఇన్‌సైడ్-2(3డీ ఇంగ్లీష్) -2.00 మహారాజా(తెలుగు)-4.20
స్క్రీన్-2	ఇన్‌సైడ్ అవుట్-2(3డీ ఇంగ్లీష్)-11.25 5.00 మనమే(తెలుగు)-1.45,7.20, 10.35
స్క్రీన్-3	మహారాజా(తెలుగు)-10.45 10.40 మ్యూజిక్‌షాప్ మూర్తి (తెలుగు)- 1.50 హరోంహర(తెలుగు)-4.40 నీ దారే నీ కథ(తెలుగు) -7.55
స్క్రీన్-4	చందు చాంపియన్(హిందీ)-10.15,1.25,7.20,10.30 ముంజె (హిందీ)- 4.35
దేవి	మహారాజా (తెలుగు)
నటరాజ్	చందు చాంపియన్(హిందీ)
విజయ్	హరోంహర(తెలుగు)